## క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

**ఇండ్ల పత్రాల అందజేత**

షాద్‌నగర్‌టౌన్, మే 23: క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో క్షయ వ్యాధిగ్రస్తులకు టీ.బీ అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అందజేసిన న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జిల్లా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ పాపారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేయడంతో పాటు పౌష్టికాహారం కోసం క్షయ వాధిగ్రస్తుడి అకౌంట్‌లో రూ. 1000 జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ విష్ణు, వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, టీ.బీ సూపర్‌వైజర్లు రవికుమార్, షఫీ, సంధ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, ఆరోగ్య సిబ్బంది అన్వర్, లింగం, గౌస్, నాయకులు తిరుపతిరెడ్డి, ఆశలు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : పేదల సొంతింటి కలను సాకారం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 7వ వార్డు సూర్యకాల నీతో పాటు ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. అదే విధంగా లబ్ధిదారులకు ఇండ్ల అర్హత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు చెన్నయ్య, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్, మురళీ మోహన్, శ్రీనూనాయక్, టీ.జీ శ్రీనివాస్, రమేశ్, దిలీప్, రవి, అశోక్, యాదయ్య, రాజు, బాల్‌రాజు, నెహ్రూ, రామచంద్రయ్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్, మే 23: అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం చేవెళ్లలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులందరికీ రాజీవ్ వికాస్ పథకాన్ని అందించాలని చెప్పారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన వారు 400 స్క్వేర్ ఫీట్ నుంచి 600 స్క్వేర్ ఫీట్ వరకు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, నవాబుపేట మండలాల ఎంపీడీవోలు వెంకయ్య, హిమబిందు, అపర్ణ, సంధ్య, అనురాధ, సిబ్బంది తదితరులున్నారు.

## గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేత

మాడ్గుల : నాగిళ్లలో గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, మే 23: తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ట్రస్ట్ తరపున అందజేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, నాయకులు అశోక్‌గౌడ్, కృష్ణయ్య, శరత్‌చంద్ర, అనిల్, రాజు, మల్లేశ్ గౌడ్, విజేందర్, పవన్ పాల్గొన్నారు.

**గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేత**

మాడ్గుల : మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణులకు మెడికల్ కిట్లు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం గర్భిణులకు మెడికల్ కిట్లను అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలోని బీఆర్ఎస్ నాయకులు రాజుగౌడ్, చెన్నయ్య, వెంకటయ్య, మల్లేశ్, జగన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

చేవెళ్లటౌన్, మే 23: టీబీ రోగులకు చేవెళ్ల ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు ఉన్నట్లు అయితే ప్రభుత్వ దవాఖానలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అరుణా, ప్రశాంత్, మాధవి పాల్గొన్నారు.

## 26న తలకొండపల్లికి ఉపముఖ్యమంత్రి రాక

ఆమనగల్లు, మే 23: కల్వకుర్తి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 8 విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరైనట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని మానస గార్డెన్‌లో శుక్రవారం రాష్ట్ర పీసీబీ సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, వివిధ మండలాల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు, వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నియోజవర్గానికి 8 విద్యుత్ ఉపకేంద్రాలు, 300 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభించడానికి ఈ నెల 26 మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క తలకొండపల్లి మండలం ఖానాపూర్‌కు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభం అనంతరం దాదాపు 5వేల నుంచి 6వేల మందితో పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆగస్టు-సెప్టెంబర్ వరకు కెఎల్ఐ చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే రోడ్లు నిర్మాణానికి రూ. 600 కోట్లు నిధుల మంజూరైనట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథం, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు నర్సింహ, జగన్, మానయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రాములు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, నాయకులు కృష్ణానాయక్, ఖాదర్, విజయ్, కృష్ణ, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్, కృష్ణ, వెంకటేష్, నర్సింహ ఉన్నారు.

# రోడ్డు తవ్వారు.. పనులు మరిచారు..

**నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు పట్టించుకోని అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్**

తుర్కగూడ, చర్లపటేల్‌గూడ గ్రామాల మధ్య తవ్వి వదిలేసిన రోడ్డు

ఇబ్రహీంపట్నం, మే 23 : ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడ నుంచి కందుకూరు మండలంలోని రాచులూరు గ్రామం వరకు రోడ్డు పనులు విస్తరించేందుకోసం గత ప్రభుత్వ హయాంలో సీఆర్ఐఎఫ్ నిధులు రూ.30కోట్లు విడుదల చేయించారు. ఈ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అన్న చందంగా మారింది. ఇబ్రహీంపట్నం మండలంలోని చర్లపటేల్‌గూడ గ్రామం నుంచి తుర్కగూడ, కప్పాడు గ్రామాల మీదుగా కందుకూరు మండలంలోని రాచులూరు వరకు 18కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డును డబుల్‌రోడ్డుగా ఏర్పాటు చేయటం కోసం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేకంగా నిధులు విడుదల చేయించారు. ఈ పనులు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా పనులు ముందుకు సాగటం లేదు. ముఖ్యంగా ఉన్న రోడ్డును పూర్తిగా తవ్వి వదిలేశారు. ఈ రోడ్డు వెంట ప్రయాణించే తుర్కగూడ, చర్లపటేల్‌గూడ, కప్పాడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళలో ప్రయాణించేందుకు కూడా వీలులేకుండా పోయింది. ఈ రోడ్డు పనులు చేపట్టేందుకు చొరువ చూపించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారు. నత్తనడకన సాగుతున్న ఈ రోడ్డు పనులతో గ్రామీణ ప్రాంత ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనులు వెంటనే పూర్తిచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

**నత్తకడకన సాగుతున్న పనులు**

ఈ రోడ్డు పనులు గత రెండు నెలలుగా చేపడుతున్నారు. కాంట్రాక్టర్, అధికారులు పట్టించుకోకపోవటంతో ఈ రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో రోడ్డుకిరువైపులా గోతులు తీసి వదిలేశారు. పనులు త్వరితగతిన చేపట్టాల్సి నప్పటికీ నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు చొరువచూపి వెంటనే రోడ్డు పనులు పూర్తిచేయించాలి.

**- ఏనుగు బుచ్చిరెడ్డి, తుర్కగూడ**

**పనులు పూర్తి చేయాలి**

చర్లపటేల్‌గూడ గ్రామం నుంచి తుర్కగూడ, కప్పాడు గ్రామాల మీదుగా కందుకూరు మండలంలోని రాచులూరు వరకు చేపడుతున్న ఈ రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు త్వరగా పూర్తిచేయించాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై దృష్టి సారించాల్సిన అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వెంటనే రోడ్డు పనులు పూర్తిచేయించాలి.

**- నిట్టు జగదీశ్వర్,**
**బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు**

# రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

షాబాద్: హైతాబాద్‌లో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త శిరీషా

షాబాద్, మే 23: రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సతీశ్, శ్రీనివాస్‌రెడ్డి, శిరీష అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం వారు నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని షాబాద్ మండలంలోని ఏట్ల ఎర్రవల్లి, హైతాబాద్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త సతీశ్ మాట్లాడుతూ.. రైతులు పంటల సాగులో సమగ్ర, సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో పండిస్తున్న వరి, పత్తి, కందులు, మొక్కజొన్న పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వరి, కంది, మొక్కజొన్న పంటల్లో నూతన వంగడాల గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. టమాట పంటలో వైరస్ వ్యాపిస్తే నివారణను గురించి రైతులకు వివరించారు. సాగు ఖర్చు తగ్గించి, నేలతల్లి ఆరోగ్యం కావాలని సూచించారు. ఆర్థిక శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో పండిస్తున్న ప్రధాన పంటల మార్కెటింగ్ గురించి, రైతు సమాఖ్య సంస్థలను స్థాపించి వారు పండిస్తున్న పంటలను లాభసాటిగా అమ్ముకోవాలని చెప్పారు. రైతులు పంటలకు ఎరువులు, పురుగుమందులను అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్త శిరీషా మాట్లాడుతూ... పంటలకు యూరియా తక్కువగా వాడాలని, ఒకేసారి కాకుండా దశలవారీగా వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త అర్చన, రీసర్చ్ స్కాలర్ అవనిజ, ఏఈఓలు రాజేశ్వరి, కిరణ్మయి, వ్యవసాయ విశ్వవిదాలయం విద్యార్థులు ప్రవీణ్‌కుమార్, శివ, రైతులు మాణిక్యరెడ్డి, శశికాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు**

కడ్తాల్ : పంటల సాగులో రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు విద్యాసాగర్, అనిత, సుప్రజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అధిక మోతాదులో రసాయన ఎరువుల వాడకంతో, భూసారం తగ్గి బీడు భూమిగా మారే ప్రమాదం ఉన్నదని తెలిపారు. పంట మార్పిడి పద్ధతితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చని పేర్కొన్నారు. మిరప పత్తి పంటపై వచ్చే తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న పలు శిక్షణ కార్యక్రమాలపై శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత, మండల పశు వైద్యాధికారి భానునాయక్, ఏఈవోలు అభినవ్‌రెడ్డి, కశ్యప్, అనూష, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలి**

నందిగామ : మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో సమావేశమై వ్యవసాయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను వివరించారు. తక్కువ పెట్టుడితో ఎక్కువ దిగుబడి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడం, ఎరువుల వాడకం, నెల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త సుకుమార్, ఏవో రామశివరావు, ఏఈవో రవి, రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ట్రీ కిట్లు

పెద్దఅంబర్‌పేట, మే 23: అమృత్ మిత్ర 2.0 వుమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా పెద్దఅంబర్‌పేటలోని ఈదుల చెరువు దగ్గర మొక్కలు నాటేందుకు మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి ఉమెన్ ఫర్ ట్రీ కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శివానందం, సుమంత్, మేనేజర్ కిరణ్‌కుమార్, ఇతర సిబ్బంది శ్రీనివాసులు, సరోజ, ఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు అవగాహన సదస్సు

షాద్‌నగర్‌టౌన్, మే 23: షాద్‌నగర్ వ్యవసాయ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు షాద్‌నగర్ వ్యవసాయశాఖ ఇన్‌చార్జి ఏడీఏ నిశాంత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానకాలం పంటల సాగు సందర్భంగా ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీఏవో, డీసీపీ, షాద్‌నగర్ ఏసీపీ, ఆర్డీవో హాజరవుతారని తెలిపారు. అదే విధంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ప్యాక్స్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, పీఏసీఎస్ సీఈవోలు, అధికారులు, డీలర్లు, వ్యవసాయాధికారులు, రైతులు అందరూ హాజరుకావాలని కోరారు.

## పంటల మార్పిడితో ఉపయోగం

చేవెళ్ల రూరల్, మే 23 : పంటల మార్పిడితో నేల ఆరోగ్యానికి ఉపయుక్తంగా ఉంటుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వి.రమ్య రైతులకు సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధి ఆలూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వి.రమ్య మాట్లాడుతూ.. యూరియా వాడకం తగ్గించడం, పంట మార్పిడి వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కవితా కిరణ్ మాట్లాడుతూ.. చెట్లను పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ ఆయిల్ ఫామ్ సాగు గురించి రైతులకు వివరించారు. నకిలి విత్తనాలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో మౌనిక సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శ, విశ్వవిద్యాలయ విద్యార్థులు, కె.రాజేష్, ఎం.అపూర్వ, మాజీ సర్పంచ్ విజయలక్ష్మీనర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

కడ్తాల్, మే 23: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీతాముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు, అన్మాస్‌పల్లి, బాలాజీనగర్ తండాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆమె స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు నర్సింహ, బీక్యానాయక్, బీచ్యానాయక్, లక్ష్మయ్య, జహంగీర్‌అలీ, రాజేశ్, యాదయ్య, భానుకిరణ్, రవి, రాజేందర్‌గౌడ్, కృష్ణ, భిక్షపతి, మల్లేశ్, సత్యంయాదవ్, రామచందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

కేశంపేట, మే 23 : మండల పరిధిలోని మండలంలోని నిర్దవెల్లి, కాకునూరు, పాపిరెడ్డిగూడ, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో, ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బిల్లు రాదనే విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా.. వ్యక్తి రిమాండ్

చేవెళ్లటౌన్, మే 23: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సంతోశ్‌రెడ్డి వివరాల ప్రకారం .. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కరుణాకర్ గౌడా గంజాయితో చేవెళ్ల నుంచి హైదరాబాద్ వైపు నడుచుకుంటూ వస్తున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు షాబాద్ చౌరస్తా వద్ద అతడిని తనిఖీ చేయగా, 6.090 కిలోల గంజాయి ప్యాకెట్లు గుర్తించి, వాటితో పాటు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## కబ్జాకు యత్నం.. కేసు నమోదు

కొందుర్గు, మే 23 : అక్రమంగా కబ్జాకు యత్నించినవారిపై చౌదరిగూడ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు. గుర్రంపల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మీనారాయణకు చెందిన పట్టా భూమిలో కడీలను ధ్వంసం చేయడంతోపాటు ట్రాక్టర్ సహాయంతో దున్నారని, ఈ విషయమై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దకుర్వ సురేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

మొయినాబాద్, మే23: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించిందని శంకర్‌పల్లి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతీ శుక్రవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటి వరకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు అసభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గురుకుల విద్యా సంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు మూడు గంటల పాటు శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ సంఘం నాయకులు

మంచాల, మే 23: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామ మైనార్టీ నాయకులు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలలకు పంపమంటూ ప్రభుత్వ పాఠశాలలకే పంపుతామంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు భాస్కర్ మాట్లాడుతూ ఆరుట్ల పాఠశాల ఆవరణలో రోడ్లు, భవనాలు, క్రీడా స్థలాలు, తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమిస్తున్నందున గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్కూల్లో చేర్పించాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ సలాం, ఖాజాబాయ్, షబీర్, యూసూఫ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు మీదనుంచి పడి మహిళ మృతి

మొయినాబాద్, మే23: ఓ వ్యవసాయ క్షేత్రంలో మామిడి పండు కోయడానికి చెట్టు ఎక్కిన ఓ మహిళ చెట్టు మీద నుంచి కింద పడి మృతి చెందింది. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన తలారి రణమ్మ(57) మేడిపల్లి గ్రామంలోని ఓ ఫామ్ హౌస్‌లో కార్మికురాలిగా పని చేస్తుంది. ప్రతిరోజూ మాదిరిగానే శుక్రవారం ఉదయం వ్యవసాయ క్షేత్రంలో పనికి వెళ్లింది. పని చేస్తున్న క్రమంలో వ్యవసాయ క్షేత్రంలోని మామిడి పండు కోయడానికి మామిడి చెట్టు ఎక్కింది. ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడగా ఆమె తలకు బలమైన దెబ్బ తగిలింది. చికిత్స నిమిత్తం ఉస్మానియా